
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



నీటిసంపులో పడి చిన్నారి మృతి



చిన్నకోడూరు, అక్టోబరు 2 : మూడున్నరేళ్ల చిన్నారి ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందిన హృదయ విదారక సంఘటన చిన్నకోడూరు మండలం కమ్మర్లపల్లిలో బుధవారం జరిగింది. ఎస్‌ఐ బాలకృష్ణ, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కమ్మర్లపల్లికి చెందిన బైకని రేణుక వేణు దంపతులకు ముగ్గురు కూతుళ్లు, కుమారుడు రుద్రాన్ష్ (మూడున్నర సంవత్సరాలు) ఉన్నారు. వారి ఇంటి ఆవరణలో ఇటీవల సంపును నిర్మించి నీటితో నింపారు. సంప పైకప్పు వేయలేదు. బుధవారం సాయంత్రం రుద్రాన్ష్ ఇంటి ముందు ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు నీటి సంపులో పడ్డాడు. కొద్దిసేపటి తర్వాత రుద్రాన్ష్ కనబడక పోవడంతో తల్లి రేణుక, కుటుంబ సభ్యులు చుట్టూ పక్కల వెతకగా నీటి సంపులో పడి ఉన్నాడు. ఇంటి చుట్టూ పక్కల వారి సాయంతో బాలుడిని బయటకు తీసి చూడగా అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. చికిత్స నిమిత్తం ఓ ప్రైవేట్ వాహనంలో సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాలుడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు, బంధువుల రోధనలు మిన్నంటాయి. బాలుడి తండ్రి వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేటి నుంచి శరన్నవరాత్రులు

● **ముస్తాబైన విద్యాధరి క్షేత్రం**

వర్గల్, అక్టోబరు 2 : రాష్ట్రంలో రెండో బాసరగా పేరొందిన వర్గల్ విద్యాధరి క్షేత్రం శరన్నవరాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. చిన్నారుల అక్షర స్వీకారాలు, కుంకుమార్చనలతో విద్యా సరస్వతీ అమ్మవారి సన్నిధి నిత్యం కళకళలాడుతుంది. నేటి నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమై నవంబరు 12న శనివారం విజయదశమితో ముగియనున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి తెలిపారు. వేడుకలను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భజన, భక్తి పాటలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

పీఠాధిపతులు, మంత్రులు, ప్రముఖుల రాక

శరన్నవరాత్రోత్సవాలకు పుష్పగిరి పీఠాధిపతి విద్యాశంకర భారతిస్వామి, మెదక్ రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామిజీ, శ్రీ క్షేత్రం నాచారం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతీ స్వామిజీతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వర్‌రావు, పలువురు కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు దర్శించుకోనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.







దేవీశరన్నవరాత్రి ఉత్సవాలకు నిర్వాహకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అమ్మవారు కొలుదీరనున్న మండపాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. సిద్దిపేటలో కొన్ని మండపాలు ఆలయాల తరహాలో సెట్ వేశారు.
- సిద్దిపేట ఫొటోగ్రాఫర్

పర్యావరణ హితమే ప్రభుత్వ ధ్యేయం

● **రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్**

హుస్నాబాద్, అక్టోబరు 2: పర్యావరణ హితమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హుస్నాబాద్‌లోని ఎల్లమ్మ చెరువు వద్ద ప్రియదర్ గ్రీన్ ఎన్విరాన్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మానవ వ్యర్థాల శుద్ధీకరణ ప్లాంట్ (ఎఫ్ఎస్‌టీపీ)ను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. నిండిన సెప్టిక్ ట్యాంక్‌లలోని వ్యర్థాలతో ఎరువులు తయారు చేయడమే ఈ ప్లాంట్ లక్ష్యమని చెప్పారు. దీనిపై ఎవరూ అపోహలకు గురికావొద్దని, ఇక్కడ ఎలాంటి వాసన రాదని సూచించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అంతకన్నా ముందుగా పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద జంక్షన్ల సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దివ్యాంగులకు ఐదు స్కూటీలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వైస్‌పర్సన్ అయిలేని అనిత, ఆర్డీవో రామ్మూర్తి, కమిషనర్ మల్లికార్జున్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, టీపీసీసీ మెంబర్ కేడం లింగమూర్తి, కౌన్సిలర్లు చిత్తారి పద్మ, కొంకటి నళినిదేవి, వల్లపు రాజు, వాల సుప్రజ, దొడ్డి శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, సరోజన పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో ఎఫ్ఎస్‌టీపీ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి



జిల్లావ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబురాలు బుధవారం సందడిగా మొదలయ్యాయి. ఉదయం నుంచే తంగేడు, గునుగుతో పాటుగా తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చారు. సాయంత్రం పలుచోట్ల బతుకమ్మలను ఒకచోట చేర్చి మహిళలు, యువతులు ఆడిపాడారు. అనంతరం బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు.
- సిద్దిపేట కల్చరల్, అక్టోబరు 2

హుస్నాబాద్‌లో బతుకమ్మ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కొండపాక మండలం రవీంద్రనగర్‌లో..

కోమటిచెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

బతుకమ్మలను తీసుకెళ్తున్న మహిళలు

కొమురవెల్లి మల్లన్న ఆలయ రాజగోపుర ఆవరణలో..


ఇక్కడి వారికి ఆశల్లేవా..!

● మొదలైన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందడి
● ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం
● ఆశావహులంతా కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల వారే
● పోటీకి ఉమ్మడి మెదక్ జిల్లాలో కానరాని అభ్యర్థులు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, అక్టోబరు 2: ఉత్తర తెలంగాణ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్నది. రాష్ట్రంలో పెద్దలసభగా భావించే శాసనమండలికి ప్రతీ ఆరేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న టి.జీవన్‌రెడ్డి పదవీకాలం 2025 మార్చి 29తో ముగియనున్నది. అప్పటిలోగా ఎన్నిక నిర్వహించి కొత్త ఎమ్మెల్సీని ఎన్నుకోనున్నారు. ఇప్పటినుంచే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు కసరత్తు మొదలైంది. ఓటర్ల నమోదు ప్రక్రియకు సెప్టెంబరు 30వ తేదీ నుంచే శ్రీకారం చుట్టారు. నవంబరు 6వ తేదీదాకా గడువు ఉంది.. అయితే, పట్టభద్రుల స్థానం నుంచి పోటీ చేసేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి ఆశావహులెవరూ ముందుకు రాకపోవడం గమనార్హం.

ఆ రెండు జిల్లాల నుంచే ఆశావహులు

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం కాకముందే ఆశావహుల ప్రచారం కూడా మొదలుపెట్టారు. ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ బీఎస్ రావు సామాజిక కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. ఎమ్మెల్సీగా గెలిపించాలని అన్ని వర్గాలను కోరుతున్నారు. ఇక ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి సైతం తనదైన శైలిలో ప్రచారం చేపడుతున్నారు. నాలుగు ఉమ్మడి జిల్లాల్లోని జనసంచార ప్రాంతాల్లో ఆయన ఫ్లెక్సీలు వెలిశాయి. ఇటీవల కరీంనగర్ ఎంపీగా పోటీచేసి ఓటమిపాలైన కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్‌రావు సైతం ఆ పార్టీ తరఫున బరిలోకి దిగుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఆ దిశగా కసరత్తు కూడా ప్రారంభించారు. ఇక కరీంనగర్ మాజీ మేయర్, బీఆర్ఎస్ నేత సర్దార్ రవీందర్‌సింగ్ పేరు ఎమ్మెల్సీ రేసులో వినిపిస్తోంది. విన్నర్స్ పబ్లికేషన్ చైర్మన్, లెక్చరర్ల సంఘం నేత ప్రసన్న హరికృష్ణ సైతం ఉద్యోగానికి రాజీనామా చేసి బరిలో నిలవనున్నారు. రెండు దశాబ్దాలుగా నిరుద్యోగులు, ఉద్యోగ సంఘాలతో సన్నిహిత సంబంధాలతోపాటు ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో పనిచేసిన అనుభవం తనకు కలిసివస్తుందని భావిస్తున్నారు. వీరందరిది కూడా ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేపథ్యమే కావడం విశేషం. ప్రైవేట్ పాఠశాలల యజమానుల సంఘం (ట్రస్మా) రాష్ట్ర నాయకుడు యాదగిరి శేఖర్‌రావు కూడా ఎమ్మెల్సీ రేసులో ఉన్నారు. ఆదిలాబాద్ జిల్లా జన్నారం మండలానికి చెందిన ఈయన ప్రైవేట్ పాఠశాలల యజమానులు, టీచర్ల హక్కుల నేపథ్యంలో తెరమీదకు వచ్చారు. కరీంనగర్‌లో స్థిరపడిన ఈయన ప్రైవేట్ టీచర్లను ఏకతాటి మీదకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.



మెదక్‌లో పోటీకి నిరాసక్తత

ఓవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం ఆశావహులు తమ ప్రయత్నాల్లో నిమగ్నమవగా, ఇదే స్థానం పరిధిలో ఉన్న ఉమ్మడి మెదక్ జిల్లాలో నైరాశ్యం నెలకొన్నది. ఆయా పార్టీల నేతలతో పాటు ఆశావహులు కూడా నిరాసక్తత కనబరుస్తున్నారు. ఒక్కరంటే ఒక్కరు కూడా తాము రేసులో ఉన్నామని ప్రకటన చేయకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. 2006లో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆర్.సత్యనారాయణది ఉమ్మడి మెదక్ జిల్లా నేపథ్యమే. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన 2008లోనే తన పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన నారదాసు లక్ష్మణ్‌రావు ఎమ్మెల్సీగా విజయం సాధించారు. అనంతరం 2019లో అదే జిల్లా నుంచి కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి గెలుపొందారు. ఇప్పుడు మళ్లీ ఉమ్మడి కరీంనగర్ జిల్లావాసులే ఆ పదవిని దక్కించుకోవడానికి ఆరాటపడుతున్నారు.

సోషల్‌మీడియాలో హల్‌చల్

2019 ఎన్నికలతో పోల్చితే ప్రస్తుతం సోషల్‌మీడియా అధిక ప్రాచుర్యాన్ని పొందింది. ఈ క్రమంలో ఆశావహులంతా సోషల్‌మీడియా కేంద్రంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. వారివారి పేర్లతో ప్రత్యేకంగా వాట్సాప్ కమ్యూనిటీ గ్రూప్‌లు ఏర్పాటు చేసి తమ గురించి చెప్పుకుంటున్నారు. ప్రత్యేకంగా పీఆర్‌వోలను నియమించుకున్నారు. టార్గెట్ ఫర్ ఎమ్మెల్సీ, గోల్ ఫర్ ఎమ్మెల్సీ అంటూ సోషల్ మీడియాలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి ఈ ప్రచారం ఎక్కువైంది. తాము చేస్తున్న సేవా కార్యక్రమాలు, తమ ఎజెండా, తమ విధివిధానాలను పట్టభద్రులకు అర్థమయ్యేలా చేరవేస్తున్నారు. గ్రాడ్యుయేట్లు తమ ఓటు నమోదు చేసుకోవాలని స్వయంగా ఆశావహులే ఫారం-18ను అందజేస్తున్నారు.

ఆనాడు 1,96,321 మంది ఓటర్లు

2019లో పట్టభద్రుల ఎన్నిక సమయంలో కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్ శాసన మండలి స్థానం పరిధిలో 1,96,321 మంది ఓటర్లుగా నమోదయ్యారు. ఇందులో 1,35,218 మంది పురుషులు, 61,077 మంది మహిళలు, 26 మంది ఇతరులు ఉన్నారు. ప్రస్తుతం ఆరేళ్ల తర్వాత ఎన్నికలు జరుగుతున్న క్రమంలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. దాదాపు 3లక్షల వరకు పెరగవచ్చని అంచనా. డిగ్రీ ఆపైన చదివినవారికే ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. గతంలో ఓట్లేసిన వారు కూడా మళ్లీ ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాల్సిందే. ఫారం-18 ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయవచ్చు. లేదంటే తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లోనూ ఆఫ్‌లైన్ ద్వారా ఫారం-18లో వివరాలు నమోదు చేసి సమ

మంత్రి శ్రీధర్‌బాబు కాన్వాయ్ ఢీకొని

ముగ్గురికి గాయాలు

వర్గల్, అక్టోబరు 2 : వర్గల్ మండలం గౌరారం సమీపంలోని ముట్రాజ్‌పల్లి క్రాస్ రోడ్డు దగ్గరలోని రాజీవ్‌రహదారిపై మంత్రి శ్రీధర్‌బాబు కాన్వయ్‌లోని వాహనం.. బుధవారం బైక్‌ను ఢీ కొట్టడంతో ముగ్గురికి గాయాలు అయ్యాయి. గౌరారం ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి కథనం ప్రకారం.. మర్కూక్ మండలం పాతూర్ గ్రామానికి మన్నెబోయిన బాల్‌రాజ్ (38), అతని కుమారుడైన మన్నెబోయిన భాను ప్రసాద్ (10)తో పాటు చంద కనకయ్య (42)లు ఒకే బైక్‌పై రాజీవ్ రహదారి ముట్రాజ్‌పల్లి క్రాస్ రోడ్డు వద్ద నుంచి పాతూర్ వైపు రాంగ్ రూట్‌లో వెళ్తున్నారు. అదే సమయంలో సిద్దిపేట వైపు నుంచి హైదరాబాద్ వెళ్తున్న మంత్రి శ్రీధర్‌బాబు కాన్వాయ్‌లోని ఓ వాహనం బైక్‌ను ఢీ కొంది. దీంతో బైక్‌పై ఉన్న ముగ్గురికీ గాయాలయ్యాయి. వెంటనే మంత్రి సిబ్బంది అదే కాన్వాయ్‌లోని వాహనంలో గాయపడినవారిని గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి అంబులెన్స్‌లో హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రికి తరలించారు.



చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

కొనసాగుతున్న సర్టిఫికెట్ వెరిఫికేషన్

సిద్దిపేట కల్చరల్, అక్టోబరు 2: సిద్దిపేట ప్రభుత్వ బాలుర పాఠశాలలో డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతున్నది. ఈనెల 1న మొదలైన సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ ఈనెల 5 వరకు కొనసాగుతుందని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఎస్‌జీటీ తెలుగు మీడియం 467 మందికి గాను 229 మంది అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిందని పేర్కొన్నారు. మిగిలిన ఎస్‌జీటీ తెలుగుమీడియం అభ్యర్థులతో పాటుగా స్కూలు అసిస్టెంట్ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ గురువారం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం 12 కౌంటర్లలో పరిశీలన జరుగుతుందని అదనంగా మరో 3 కౌంటర్లు పెంచి మొత్తం 15 కౌంటర్ల ద్వారా పరిశీలన నిర్వహిస్తామని స్పష్టం చేశారు.



చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. స్థానిక అంగడిబజారులో వరదనీరు నిలవడంతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు.
- చేర్యాల

DEVARA THANDAVAM



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.15,9.45

SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.45,6.30,10.00	SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.45,6.30,10.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,9.00,9.15,10.30,9.45,12.15,12.25,12.30,12.45,1.00,3.30,3.45,3.45,4.00,4.15,6.45,7.00,7.05,7.15,7.30,10.00,10.05,10.25,10.30,10.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 8.15,8.20,8.30,8.45,9.30,10.00,11.35,11.55,12.10,...

జిఎస్ఎమ్ - మదీనగూడ 8.00,8.20,8.40,10.45,11.15,11.35,11.55,12.15,2.20,2.50,3.10,3.30,3.50,5.55,6.25,6.45,7.05,7.25,9.30,10.00,10.20,10.30,10.40,11.00

నెక్లెస్ సత్య - కవాడిగూడ 8.40,9.00,9.40,11.15,12.15,12.40,2.20,2.50,3.50,5.55,6.25,7.00,7.25,9.30,10.00,10.30,...

శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20

సినిమాస్ - బాలానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20

సినిమాస్ - చందానగర్ 8.40,9.00,9.20,12.10,12.50,3.40,4.00,4.20,7.10,7.50,10.00,10.40,11.20

సినీటౌన్ - మియాపూర్ ...

హిందీ వర్షన్

MASS JATHARA



వరంగల్	శివరామకృష్ణ - వేములవాడ	వెంకటేశ్వర - తిరుమలగిరి
రాధిక ఎ/సి - వరంగల్	VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్	సుజన 70 - చిట్యాల
జెమిని కాంప్లెక్స్ - వరంగల్	శ్రీనివాస - చొప్పదండి	వెంకటేశ్వర - వలిగొండ
ఎస్2 ఎ/సి - వరంగల్	రాజశ్రీ సినిమా - రాయకల్	లక్ష్మి - యాదగిరిగుట్ట
అమృత 70 - హన్మకొండ	**నిజామాబాద్**	లక్ష్మి 70ఎంఎం - మాల్
శ్రీదేవి - హన్మకొండ	లలిత మహల్ - నిజామాబాద్	వెంకటరమణ - నేరేడుచర్ల
సూర్య క.మం. - మహబూబాబాద్	విజయ - నిజామాబాద్	MRR సాయిరాం - పోచంపల్లి
దేవి 70 - జనగాం	గీత - నిజామాబాద్	సత్యనారాయణ - చండూర్
భవాని 70 - కాజీపేట్	వేణు - నిజామాబాద్	పద్మావతి పి.పా - దామరచర్ల
జయశ్రీ - నర్సంపేట్	సినిమాస్ - ఆర్మూర్	తారా సినిమా - మోత్కూర్
ఊర్వశి - భూపాలపల్లి	వి.శాంతి - కామారెడ్డి	**ఆదిలాబాద్**
రామకృష్ణ - తొర్రూర్	వెంకటేశ్వర - బోధన్	నటరాజ్-ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ	మహేశ్వరి - బాన్సువాడ	జెమిని - మంచిర్యాల
తిరుమల ఎ/సి - ములుగు	బృందావన్ - ఆర్మూర్	శ్రీనివాస - మంచిర్యాల
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల	పరమేశ్వర - బిచుకుంద	తిరుమల - నిర్మల్
సూర్య క.మం. - నెక్కొండ	సుదర్శన్ - భీంగల్	బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల 70 - పాలకుర్తి	వెంకటేశ్వర - పిట్లం	మహానంది - లక్సెట్టిపేట
నారాయణ 70 - హసన్‌పర్తి	లక్ష్మి 70 - ఎల్లారెడ్డి	రాఘవేంద్ర - జెన్నారం
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్	వెంకటేశ్వర - దర్పల్లి	శ్రీనివాస్ - చెన్నూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం	రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్	పిక్చర్‌హౌస్ - ఆసిఫాబాద్
జయ డీలక్స్ - పరకాల	**మహబూబ్‌నగర్**	**మెదక్**
భారతీయ - వర్ధన్నపేట్	తిరుమల - మహబూబ్‌నగర్	సినీమ్యాక్స్ 70 - మెదక్
శారద క.మం - కమలాపూర్	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	బాలాజీ - సిద్దిపేట
వెంకటేశ్వర - ఏటూరినగరం	రామకృష్ణ - షాద్‌నగర్	సితార 70 - సంగారెడ్డి
ఖమ్మం	శ్రీనివాస 70 - వనపర్తి	రుక్మిణి - సంగారెడ్డి
శ్రీతిరుమల - ఖమ్మం	మల్టీప్లెక్స్ - గద్వాల్	మహేశ్వరి - సదాశివపేట్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ **11.30am**

జిఎస్ఎమ్ - మదీనగూడ 2.00pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.00am	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 11.30am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm	ఎంటెలార్ సినీస్క్వేర్ - నాచారం 4.35pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.10am	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.20pm

ఎస్2 ఎ/సి - వరంగల్	బృందావన్ - ఆర్మూర్	భువనేశ్వరి - విజా	వెంకటరమణ - జడ్చర్ల
వేణుమాల్ - నిజామాబాద్	రామ ఎ/సి - వనపర్తి	శ్రీరమణ - నాగర్‌కర్నూల్	తిరుమల - గజ్వేల్
పివిఆర్ సినిమాస్ - ఆర్మూర్	శ్రీనివాస - నర్సాపూర్	శ్రీదేవి 70 - కొత్తకోట	మిరజ్ - రాయచూర్

SRI LAKSHMI PICTURES RELEASE 9885291789
FOR OTHER LANGUAGE 9491333619


రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR గలేరియా - పంజాగుట్ట	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	జిఎస్ఎమ్ - మదీనగూడ
సినీ ప్లానెట్ - కొంపల్లి	PVR ఆర్.కె. - బంజారాహిల్స్	పివిఆర్ - ఎర్రమంజిల్	నెక్లెస్ సత్య - కవాడిగూడ
జె.పి.సినిమాస్ - చందానగర్	PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	పివిఆర్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎస్2 - వరంగల్	GHR కాంప్లెక్స్ - కోదాడ	లక్ష్మి ఎ/సి - దోర్నకల్	రామకృష్ణ - నాగర్‌కర్నూల్
శ్రీదేవి - హన్మకొండ	సినిమాస్ - ఆర్మూర్	శివం ఎ/సి - సూరారం	శ్రీనివాస - నర్సాపూర్
శ్రీనివాస - కరీంనగర్	తిరుమల - మహబూబ్‌నగర్	వెంకటరామ - తల్లాడ	వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
గీతా - నిజామాబాద్	రుబీన ఎ/సి - కారెపల్లి	శ్రీరామ ఎ/సి - వనపర్తి	తిరుమల ఎ/సి - గజ్వేల్
వేణుమాల్ - నిజామాబాద్	లక్ష్మీశ్రీనివాస - ములుగుమనపూర్	భువనేశ్వరి ఎ/సి - విజా	మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

రేపే బ్రహ్మాండమైన విడుదల



(150/- 100/- 50/-)

శాంతి 70ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00	ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.15,6.15	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.15,9.15	తాకూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00

ALL MULTIPLEX RATES (200/- 250/-)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.45,7.55,11.10	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.45,12.45,4.35,7.30,10.45	సుధా - శాలిబండ 10.30,2.30,4.50,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10,4.40,7.50,11.05	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.05,1.10,4.15,7.25,10.30	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.45,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.35,7.30,10.45	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 11.00,1.00,4.00,10.45
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్		ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.30
గలేరియా - పంజాగుట్ట		
ఐకాన్ - హైటెక్‌సిటీ		
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్		



శతాధిక వృద్ధురాలి మృతి

నారాయణఖేడ్, అక్టోబరు 2: ఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ తండాకు చెందిన శతాధిక వృద్ధురాలు కర్ర జగినిబాయి మృతి చెందింది. కొన్ని రోజుల నుంచి ఆమె అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారు జామున కన్నుమూశారని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. కష్ట సుఖాలు, ఒడిదుడుకులను ఎదుర్కొని కుటుంబాన్ని పోషించి తనదైన శైలిలో స్వేచ్ఛగా బతికిన ఆమెకు తండావాసులు ఘనంగా నివాళులర్పించారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

అంజలి ఎ/సి - సికింద్రాబాద్ (ఒక రోజు మాత్రమే)
11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	4.15pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	1.40pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	7.30pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్	7.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	10.30am
INOX నెక్లెస్ సత్య - కావాడిగూడ	10.40am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	7.20pm
సినీ ప్లానెట్ - కొంపల్లి	4.35pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	7.20pm
ఏషియన్ రాధిక - కాప్రా	10.45am
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	2.00pm
మీరజ్ సినిమాస్ - బాలానగర్	2.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్	2.00pm
టివోలి - సికింద్రాబాద్	4.35pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	2.45pm
జె.పి.సినిమాస్ - చందానగర్	10.30pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీటౌన్ - మియాపూర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి		రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	పి.ఎస్.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్ - అత్తాపూర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	సుధా - శాలిబండ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిజమ్‌మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	షా షహెన్‌షా - చింతల్

BGM STUDIO RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50pm	NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.15pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.50pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15am	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.00am	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30pm
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 6.00pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.15pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40pm
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 4.50pm	

వెంకటరామ - వరంగల్	వెంకటేశ్వర - మహబూబ్‌నగర్	పూర్ణిమ - రాయచూర్
PVR వేణుమాల్ - నిజామాబాద్	నటరాజ్ ఎ/సి - సంగారెడ్డి	మంజునాథ్ - సింధనూర్
PVR సినిమాస్ - ఆర్మూర్	రామ 70ఎంఎం - వనపర్తి	కనకదుర్గ - గంగావతి

RUDRA CREATIONS THRU PARAMJYOTHI FILMS 9848028739

భూనిర్వాసితులకు న్యాయం చేస్తాం

● గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి



భూనిర్వాసితులతో మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

వర్గల్, అక్టోబరు 2 : టీజీఐఐసీలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుట నర్సారెడ్డి అన్నారు. బుధవారం భూనిర్వాసితుల ధర్నా శిబిరానికి ఆయన చేరుకుని మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులు, నాయకులు రైతులను భయభ్రాంతులకు గురిచేసి అంతంతమాత్రమే పరిహారం చెల్లించి భూములను బలవంతంగా లాక్కున్నార న్నారు. అందించిన పరిహారంలోనూ అధికారులు అవకతవకలకు పాల్పడినట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. ఆందోళన చెందవద్దని ప్రతి కుటంబానికీ ప్లాట్‌తో పాటు 18 సంవత్సరాలు నిండినవారికీ ప్లాట్ వచ్చేవిధంగా కృషి చేస్తామన్నారు. ఆ ప్లాట్లలో టీజీఐఐసీ ద్వారా మౌలిక వసతులు, పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహం పథకం నిర్మించుకునే అవకాశమిస్తామన్నారు. భూనిర్వాసితుల సమస్యలపై నివేదక తయారు చేయాలని తహసీల్దార్ బాల్‌రాజ్‌కు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నందు, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖైదీల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యం

● జైళ్లశాఖ డీఐజీ శ్రీనివాస్



ఖైదీలకు బహుమతులను అందజేస్తున్న డీఐజీ శ్రీనివాస్

కంది, అక్టోబరు 2 : క్షణికావేశంలో చేసిన తప్పులకు జైల్లో కుంగిపోతున్న ఖైదీల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఎన్నో సంస్కరణలు చేపడుతున్నట్లు జైళ్లశాఖ డీఐజీ డాక్టర్ డి. శ్రీనివాస్ అన్నారు. మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని కంది పరిధిలోని సంగారెడ్డి సెంట్రల్ జైలులో బుధవారం ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు జిల్లా న్యాయసేవధికార సంస్థ కార్యదర్శి బి.రమేశ్, శిక్షణ కలెక్టర్ మనోజ్ హాజరయ్యారు. ఖైదీలకు వివిధ విభాగాల్లో క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు, విధుల్లో ప్రతిభ కనబర్చిన ఖైదీలకు బహుమతులు అందజేశారు. ఖైదీలు నేలపై వేసిన గాంధీ చిత్రపటం ఆకట్టుకున్నది. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా జైళ్లశాఖ డీఐజీ శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ నడిచిన అహింసా మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ దండా భరత్‌రెడ్డి, జైలర్ సంజీవరెడ్డి, డిప్యూటీ జైలర్లు మహిపాల్ రెడ్డి, గౌతమ్, రాజేంద్ర బాబు, కారాగార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవీనమో.. శైలపుత్రీ నమో

● నేటి నుంచి దేవీశరన్నవరాత్రోత్సవాలు
● జిల్లాలో వెల్లివిరియనున్న ఆధ్యాత్మిక శోభ



దుర్గాదేవి, చేర్యాలలోని చావడి వద్ద ముస్తాబు చేసిన అమ్మవారి మండపం

చేర్యాల, అక్టోబరు 2: అమ్మలగన్నమ్మ... ముగ్గురమ్మల మూలపుటమ్మ.. శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి నవరాత్రోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. సకల శుభాలు, విజయాలను చేకూర్చే విజయదశమిని పురస్కరించుకుని అమ్మవారిని రోజుకో అవతారంలో తొమ్మిది రోజులపాటు భక్తులు కొలవనున్నారు. ఏటా ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి శుద్ధ నవమి వరకు నవరాత్రులు నిర్వహించడం ఆనవాయితీ. నారద పాంచరాత్ర గ్రంథంలో నవ అనే శబ్దానికి పరమేశ్వరుడని, రాత్రి శబ్దానికి పరమేశ్వరి అని అర్థాలున్నాయి. ఈ మేరకు పార్వతీపరమేశ్వరుల ఆరాధనమే నవరాత్ర వ్రతం. నవ అనగా నూతనమైనది, కొత్తది అని, రాత్రి అంటే జ్ఞానమూ అని అర్థం. నూతన జ్ఞానాన్ని ప్రసాదించే రోజులే నవరాత్రులుకాగా, వాటిని ప్రసాదించే తల్లియే దుర్గాదేవి. ఆమెనే ఆదిపరాశక్తి, సరస్వతి, లక్ష్మీదేవి. అందుకే మిగతా పండుగల మాదిరిగా కాకుండా దసరా వేడుకల్లో అమ్మవారిని ఒక్కో రోజు ఒక్కో రూపంలో పూజిస్తారు.

పల్లె, పట్టణం ముస్తాబు..

నవరాత్రోత్సవాలకు పట్టణాలు, గ్రామాలు ముస్తాబయ్యాయి. పలు చోట్ల అమ్మవారి మండపాలు ఏర్పాటు చేసి విద్యుత్‌దీపాలతో అలంకరించారు. దుర్గాదేవీ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని భక్తులు నేడు భవానీదీక్షలు చేపట్టనున్నారు. నవరాత్రుల పూర్తి అనంతరం తమ ఇష్ట దేవాలయాల చెంతన మాలవిరమణ చేయనున్నారు.

తొమ్మిది అవతారాలు...

దస్ అంటే పది, హరా అనగా పండుగ అని అర్థం. విజయానికి నాంది అయిన విజయదశమిని పురస్కరించుకుని దుర్గాదేవీని ఆరాధిస్తే సకల శుభాలు, విజయప్రాప్తి లభిస్తుందని భక్తుల నమ్మకం. ఇందుకు ఎందరో దేవతలు, రాజులు సాధించిన విజయాలే నిదర్శనమని పెద్దలు చెబుతుంటారు. ఇలాంటి ప్రాశస్త్యం కలిగిన నవరాత్రులలో అందరినీ సమ్మోహితులను చేసేది అమ్మవారి అలంకారాలు. రాక్షస సంహార క్రమంలో ధరించిన రూపాలకు ప్రతిగా రోజుకో అలంకారం చొప్పున పూజలు జరుపుతారు. మధుకైటబాధి రాక్షస సంహారం కోసం ధరించిన రూపాలను నవదుర్గ రూపాలని దేవీ, మార్కండేయ, భవిష్య పురాణాలు చెబుతున్నాయి. దేవీ భాగవతం ప్రకారంగా అమ్మవారిని శైలపుత్రి, బ్రహ్మచారిణీ, చంద్రఘంట, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్దిద రూపాలలో దర్శనమిస్తోంది. ప్రతీ అవతారానికి ప్రత్యేక ఆధ్మాత్మికత, ఉపాసనా రహస్యాలున్నాయి.

● **శైలపుత్రీ (మొదటిరోజు)** :పార్వతి రాజపుత్రిక. నవదుర్గ అలంకరణలో మొట్టమొదటి అమ్మవారు పార్వతీదేవీ స్వరూపం. అమ్మవారిని పూజించటం వలన స్థిరమైన బుద్ధి. మంచి ఆలోచనలు కలుగుతాయి. ఇష్టమైన రంగు నీలం. నైవేద్యం పొంగలి.

● **బ్రహ్మచారిణీ (రెండవరోజు)** : బ్రహ్మస్వరూపిణీ అవతారంలో అమ్మవారు తెలుపురంగు వస్త్రాలు ధరించి బ్రహ్మమండలమును చేతపట్టుకుని సాక్షాత్తు బ్రహ్మ బుద్ధిలోని దేవతగా ఆరాధింపబడుతుంది. అమ్మవారి ఆరాధనతో సకాల విద్యలు సమకూరుతాయి. పసుపు రంగు. నైవేద్యం పులిహోర.

● **చంద్రఘటాదేవీ (మూడవరోజు)** :ఈ అవతారంలో అమ్మవారు ఘంటానాదంతో రాక్షసులను దగ్గరకు రాకుండా చేస్తుంది. అమ్మవారి ఆరాధనతో రాక్షసబాధలు తొలగుతాయి. లేత ఎరుపు రంగు- నైవేద్యం కొబ్బరి అన్నం.

● **కూష్మాండదేవీ (నాలుగోరోజు)**: కూష్మాండం అనగా గుమ్మడికాయ. సృష్టిలో ప్రతీ ఆకు, మొక్క, చెట్టుల ఆరాధనీయంగా కొలుస్తారు. ఆకాశంరంగు, అల్లం గారెలు ప్రీతికరం.

● **స్కంధమాతదేవి (ఐదవరోజు)**: స్కందమాత అనగా కుమారస్వామి తల్లి. ఆరుశిరస్సుల కుమారస్వామికి శక్తి తల్లిగా అవతరించి సృష్టిలో తనకుమారుడిని ఎవరు ఎదురించలేరని శక్తివంతుడిగా తయారుచేస్తుంది. అందుకే ఆరాధన క్రమంలో కుమారస్వామి ఆరాధన ప్రథమం. కనకాంబ రం - పెరుగన్నం ప్రీతి.

● **కాత్యాయనీ దేవి (ఆరవరోజు)** : పెళ్లికాని అమ్మాయిలు అమ్మవారిని ఆరాధిస్తే శివుడంతటిమంచి భర్త లభిస్తాడని ప్రతీతి. మదురు ఎరుపురంగు - రవ్వకేసరి ప్రీతి.

● **కాళరాత్రిదేవి (ఏడవరోజు)**: కాళరాత్రి దేవి తాంత్రిక ఉపాసకులకు ఇష్టదైవంగా కొలుస్తారు. అమ్మవారికి తెలుపురంగు, కదంబం, అన్నిరకాల కూరలతో కలిపి చేసిన అన్నం అంటే ప్రీతి.

● **మహా గౌరి (ఎనిమిదవరోజు)** : మహిళలు, ముత్తయిదువలు సౌభాగ్యం, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని పూజిస్తారు. ఎర్రటి ఎరుపురంగు, మినపగారెలు ప్రీతి

● **సిద్ధిధాత్రిదేవి (తొమ్మిదోరోజు)**: అమ్మవారి అవతారాలలో చివరిగా సిద్ధిదాత్రిదేవిగా పూజిస్తారు. మనో శ్రేయస్సు కలగాలని వేడుకుంటారు. అమ్మవారి ఆరాధన ద్వారా సకల వరాలు సిద్ధిస్తాయి.

దొంగతనం కేసులో దంపతుల అరెస్టు

రామచంద్రాపురం, అక్టోబరు 2 : దొంగతనం కేసులో దంపతులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ రవీందర్ కథనం ప్రకారం లాలాగూడకు చెందిన హరీష్ మార్కెటింగ్ పనిపై గత నెల 25న తెల్లాపూర్‌కు వచ్చాడు. అక్కడే రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ వద్ద బైకు ఆపి లోపలికి వెళ్లి భోజనం చేసి వచ్చేసరికి తన పల్సర్ బైకును గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, మంగళవారం సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన భానుప్రసాద్, కీర్తన దంపతులను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా నేరం ఒప్పుకున్నారు. తన స్నేహితుడు సేలం సాయితో కలిసి వారు పలు ప్రాంతాల్లో మొత్తం 14 బైకులు దొంగలించి కరుణాకర్ అనే వ్యక్తికి విక్రయించినట్లు తెలిపారు. ఇలా వచ్చిన డబ్బుతో జల్సాలు చేసేవారమని చెప్పారు. భానుప్రసాద్ నుంచి 5, కరుణాకర్ నుంచి 4 బైకులను స్వాధీనం చేసుకుని దంపతులతో పాటు కరుణాకర్‌ను బుధవారం రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అన్నను చంపిన తమ్ముడు

సంగారెడ్డి క్రైం, అక్టోబరు 2 : కుటుంబంలో జరిగిన చిన్నపాటి గొడవ నేపథ్యంలో తమ్ముడు అన్నను హత్య చేసిన ఘటన సంగారెడ్డి పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ సీఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని నాల్సాబ్‌గడ్డకు చెందిన షాహిద్(43) స్థానికంగా మాంసం వ్యాపారం చేస్తుంటాడు. ఇతనికి భార్య, నలుగురు కుమారులున్నారు. మంగళవారం అర్ధరాత్రి షాహిద్ తన భార్యతో గొడవ పడ్డాడు. ఈ విషయంలో తమ్ముడైన రఫీ(41) జోక్యం చేసుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేశాడు. అన్నదమ్ముల మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన తమ్ముడు రఫీ అన్న షాహిద్‌పై కత్తితో దాడి చేయగా అక్కడికక్కడే మృత్యువాతపడ్డాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని హత్య జరిగిన తీరును పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నామని సీఐ తెలిపారు.

నేటి నుంచి ట్రిబుల్‌ఆర్ అవార్డు విచారణ

నర్సాపూర్, అక్టోబరు 2: నేటి నుంచి డివిజన్ పరిధిలోని ట్రిబుల్ ఆర్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులతో అవార్డు విచారణ జరుపుతున్నట్లు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. నర్సాపూర్‌లోని రైతువేదికలో జరిగే ఈ కార్యక్రమానికి రైతులు హాజరై అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలుపాలన్నారు. 3న నర్సాపూర్ మండలం మహ్మదాబాద్, జానకంపేట, తిర్మలాపూర్, తుజాల్‌పూర్, పెద్ద చింతకుంట గ్రామాల రైతులకు, 4న మూసాపేట, నాగులపల్లి, చిన్నచింతకుంట, రెడ్డిపల్లి గ్రామాలకు, 5న శివ్వంపేట మండలం ఉసిరికపల్లి, గుండ్లపల్లి, కొత్తపేట, పోతులబోగుడ, లింగోజీగూడ, 7న రత్నాపూర్, కొంతాన్‌పల్లి రైతులు హాజరుకావాలని కోరారు.

కరెంట్ కాటుకు రైతు బలి

మెదక్ కల్చరల్, అక్టోబరు 2: కరెంటు కాటుకు రైతు బలి అయ్యాడు వివరాల్లోకి వెళ్తే మెదక్ మండలం అవుసులపల్లికి చెందిన బోయిన నర్సింహులు తన వ్యవసాయ భూమి వద్ద బోరు మరమ్మతులు చేస్తుండగా, ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతిచెందాడు.

మహాత్ముడికి ఘన నివాళి



గాంధీ జయంతిని పురస్కరించుకుని సంగారెడ్డిలోని గంజిమైదాన్‌లోని గాంధీ విగ్రహానికి మెదక్ ఎంపీ రఘునందన్‌రావు, జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీపాటిల్ నివాళులర్పించారు. -సంగారెడ్డి అర్బన్, అక్టోబరు 2



మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని మండల పరిధిలోని చిట్కుల్ పంచాయతీ కార్యాలయం వద్ద మహాత్ముడి విగ్రహానికి కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. -పటాన్‌చెరు, అక్టోబరు 2

ఆలయ నిర్మాణానికి ముస్లిం విరాళం



విరాళం అందజేస్తున్న యూసుఫ్

చిలప్‌చెడ్, అక్టోబరు 2: ముస్లిం యువకుడు హిందూ ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచాడు. మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో హనుమాన్ ఆలయ పునఃనిర్మాణం చేపడుతున్నారు. ఆ పనులకు హైదరాబాద్‌లోని షాపూర్‌నగర్ పట్టణానికి చెందిన యూసుఫ్, అతని మిత్రులు కలసి బుధవారం రూ.51 వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా అతడిని పలువురు అభినందించారు కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అంజిరెడ్డి, విఠల్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డు

● నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభం.. 11 బృందాలు ఏర్పాటు
● మెదక్ అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్ అర్బన్, అక్టోబరు 2: మెదక్ జిల్లాలోని ప్రతీ కుటుంబానికి డిజిటల్ కార్డు అందజేయనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆర్డీవోలు, తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, మున్సిపల్ అధికారులకు సర్వే నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాలోని ఎంపిక చేసిన ప్రాంతాల్లో నేటి గురువారం నుంచి ఈనెల 7వ తేదీ వరకు ఎలాంటి లోపాలు లేకుండా ఇంటింటి సర్వే చేపట్టాలన్నారు. ప్రత్యేక సీనియర్ అధికారి ఆధ్వర్యంలో 11 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ముందుగా గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. మెదక్‌కు ప్రత్యేక అధికారిగా దాసరి హరిచందనను ప్రభుత్వం నియమించిందన్నారు. సర్వే నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తిన తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో మెదక్, నర్సాపూర్ ఆర్డీవోలు రమాదేవి, జగదీశ్వర్‌రెడ్డి, ఈడీఎం సందీప్, తహశీల్దార్లు, ఆర్ఐ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

హోంగార్డుకు అండగా ఉంటాం

● ఆసుప్రతి ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది
● సంగారెడ్డి కలెక్టర్ క్రాంతి, ఎస్పీ రూపేష్



హోంగార్డును పరామర్శిస్తున్న కలెక్టర్ క్రాంతి, ఎస్పీ రూపేష్

సంగారెడ్డి క్రైం, అక్టోబరు 2 : గత నెల 26వ తేదీన కొండాపూర్ మండలం మల్కాపూర్ పెద్ద చెరువులో నిర్మించిన అక్రమ నిర్మాణం కూల్చివేత సమయంలో గాయపడ్డ హోంగార్డు గోపాల్‌కు అన్ని విధాలా అండగా ఉంటామని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి, జిల్లా ఎస్పీ రూపేష్‌లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఏబిజి ఆసుపత్రిలో గోపాల్‌ను వారు బుధవారం పరామర్శించారు. గోపాల్‌కు మెరుగైన వైద్య చికిత్సలు అందజేయాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల్ ఆరోగ్యం మెరుగ్గా ఉందన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆసుపత్రికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. వేతనం ఆగకుండా చూస్తామని, ఏవైనా పెండింగ్ బిల్లులు ఉంటే క్లియర్ చేస్తామని తెలిపారు. గోపాల్ ఆరోగ్య విషయమై ఎస్ఐ స్థాయి అధికారి నిత్యం పర్యవేక్షిస్తున్నారని వివరించారు. హోంగార్డుకు పోలీసు శాఖ అన్ని రకాలుగా అండగా వుంటుందని తెలిపారు. ఆసుప్రతి బిల్లులు అన్ని ప్రభుత్వం తరపున చెల్లించడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు.

ఇదేనా? అహింస మార్గం..

● గాంధీ జయంతి రోజున యథేచ్ఛగా మాంసం విక్రయాలు



కూచారంలో మాంసం దుకాణంపై దాడులు చేస్తున్న అధికారులు

తూప్రాన్/ రామచంద్రాపురం/ మనోహరాబాద్, అక్టోబరు 2: గాంధీ జయంతి రోజును బేఖాతరు చేస్తూ తూప్రాన్ పట్టణం, రామచంద్రాపురం పట్టణం, తెల్లాపూర్ మున్సిపాలిటీలలో బుధవారం యథేచ్ఛగా చికెన్, మటన్ విక్రయాలు చేపట్టారు. జీవ హింసా చేయరాదన్న నిబంధనలను తుంగలో తొక్కారు. పెత్తర అమావాస్య కావడంతో జనాలు కూడా ఎగబడి నాన్‌వెజ్‌ను కొనుగోలు చేశారు. మున్సిపల్ సిబ్బంది ఉదయం నుంచే అమ్మకాలు అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. ఓ వైపు దాడులు చేస్తున్నప్పటికీ, మరోవైపు అమ్మకాలు చేపట్టారు. ఇక మనోహరాబాద్ మండలం కూచారం ముప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీలో మటన్, చికెన్ దుకాణలపై గ్రామా పంచాయితీ అధికారులు, పోలీసులు దాడి చేశారు. రెండు దుకాణాలు రూ.4 వేల చొప్పున జరిమానా విధించారు.

వదలని వరద ప్రవాహం

● 'సింగూరు'కు ఇన్ ఫ్లో 7,263 క్యూసెక్కులు

పుల్‌కల్, అక్టోబరు 2: సింగూరు ప్రాజెక్టును వరద ప్రవాహం వదలడం లేదు. ఎగువ ప్రాంతంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వరదనీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్నది. ప్రాజెక్టులోకి సెప్టెంబరు 30న ఇన్‌ఫ్లో పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో తెరిచిన 11వ నంబరు క్రస్ట్‌గేట్‌ను మూసివేశారు. తాజాగా మంగళవారం రాత్రి భారీ వర్షం కురవడంతో 7,263 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నదని ప్రాజెక్టు డీఈఈ నాగరాజు, జేఈఈ మహిపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం 6 గంటలకు ఇన్‌ఫ్లో 3,454 క్యూసెక్కులు నమోదవగా, సాయంత్రం 3.50 గంటల కల్లా వరద నీటి ప్రవాహం మరింతగా పెరిగింది. దీంతో 6వ నంబరు క్రస్ట్‌గేట్‌ను రెండు మీటర్లు ఎత్తు ఎత్తి 10,734 క్యూసెక్కులు, రెండు జల విద్యుత్ గేట్ల ద్వారా 2,822 క్యూసెక్కుల వరద నీటిని దిగువ మంజీర రిజర్వాయర్‌కు వదులుతున్నారు. మొత్తంగా 13,556 క్యూసెక్కులు అవుట్ ఫ్లో నమోదయింది.

150 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

● తొమ్మిదిమందిపై కేసు

బెజ్జంకి, అక్టోబరు 2 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మండలంలోని తోటపల్లి గ్రామ శివారులో పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం గ్రామానికి చెందిన తొమ్మిది మంది కరీంనగర్ జిల్లాలోని వివిధ మండలాల్లోని గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో తోటపల్లి గ్రామ శివారులోని ఓ పౌల్ట్రీ ఫామ్‌లో నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఒక డీసీఎం, ఎనిమిది టాటా ఏసీ వాహనాల్లో సుమారు 150 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా సిద్దిపేట ఏసీపీ మధు ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు.

చోరీకి గురైన పార్శ్వనాథుడి విగ్రహం లభ్యం

టేక్మాల్, అక్టోబరు 2 : నెల రోజుల క్రితం అపహరణకు గురైన పార్శ్వనాథుడి విగ్రహాన్ని పోలీసులు విజయవాడ-నల్లగొండ హైవే రహదారి పక్కన స్వాధీనం చేసుకుని మంగళవారం రాత్రి అక్కడి నుంచి టేక్మాల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు వివరాల్లోకి వెళ్తే గత నెలలో టేక్మాల్ మండల పరిధిలోని వెల్పుగొండ గ్రామ శివారులోని దేవతలగుట్టపై ఉన్న పురాతన పార్శ్వనాథుడి విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు తస్కరించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చెసుకున్న పోలీసులు ఎట్టకేలకు విగ్రహాన్ని కనిపెట్టి స్వాధీనం చేసుకున్నారు. అయితే ఎవరు చోరీ చేశారన్నదానిపై పోలీసులను సంప్రదించగా విచారణ కొనసాగుతుందని పూర్తయిన తరువాత వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

పొలానికి వెళ్లిన వ్యక్తి.. నీటిగుంతలో శవమై



మోహన్ (ఫైల్)

టేక్మాల్, అక్టోబరు 2 : పొలం వద్దకు వెళ్లిన వ్యక్తి శవమై కనిపించిన సంఘటన ఎక్లాస్‌పూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టేక్మాల్‌కు చెందిన బాజ మోహన్(29) రైతు. రోజులాగే మంగళవారం మధ్యాహ్నం పొలానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన అతడు రాత్రి అయినా ఇంటికి తిరిగిరాలేదు. పొలం వద్ద, చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. అయితే బుధవారం ఉదయం ఎక్లాస్‌పూర్ గ్రామశివారులో మోహన్ బైకు ఉండడంతో ఆ గ్రామస్థులు అతడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అక్కడి చేరుకున్న వారు చుట్టుపక్కల వెతకగా రోడ్డు పక్కన ఉన్న నీటి గుంతలో మోహన్ మృతదేహం కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎవరో చంపి గుంతలో పడేసి ఉంటారని కుంటుబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు క్లూస్ టీం, జాగీలలను రప్పించి ఆధారాలు సేకరించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై దయానంద్ తెలిపారు.

వేంకటేశ్వరాలయంలో హుండీ చోరీ

● ర్యాలీగా వెళ్లి పోలీసులకు భక్తుల ఫిర్యాదు

అల్లాదుర్గం, అక్టోబరు 2 : అల్లాదుర్గంలోని వేంకటేశ్వరాలయంలో మంగళవారం రాతిర చోరీ జరిగింది. గుర్తు తెలియని దుండగలు ఆలయంలోకి చొరబడి హుండీని ధ్వంసం చేసి సొమ్మును అపహరించుకుపోయారు. గతంలోనూ ఆలయంలో దొంగతనాలు జరుగడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగలను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ పట్టణం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా, ఆలయంలో చోరీ తతంగమంతా సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది. అర్ధరాత్రి 12 గంటలకు ఆలయంలోని ప్రవేశించిన దుండగుడు హుండీని ఇనుప రాడ్లతో ధ్వంసం చేసి సొమ్మును ఎత్తికెళ్లినట్లు గుర్తించారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నిజాంపేట, అక్టోబరు 2 : ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన దండు నరేష్(42) కొన్ని రోజుల క్రితం బతుకుదెరువు కోసం దుబాయ్‌కి వెళ్లగా ఆరోగ్యం సహకరించకపోవడంతో తిరిగి ఇంటికి వచ్చాడు. అప్పటి నుంచి పని దొరకక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన అతడు మంగళవారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభయలు గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడి భార్య దండు స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

చెట్టుకు ఉరివేసుకుని యువతి..

శివ్వంపేట, అక్టోబరు 2 : బహిర్భూమికి అని వెళ్లిన యువతి చెట్టుకు శవమై వేలాడుతూ కనిపించింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన కుల్ల అంజలి (21) మంగళవారం మధ్యాహ్నం బహిర్భూమికని ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. తల్లి చుట్టుపక్కల వెతకగా ఇంటి ఎదుట పల్లె ప్రకృతి వనంలోని చెట్టుకు చున్నీతో ఉరివేసుకుని కనిపించింది. అంజలి ఆత్మహత్యకుగల కారణాలు తెలియరాలేదు. మృతురాలి సోదరుడు ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నమ్మించి నగదు కాజేస్తున్న మోసగాడి అరెస్టు

మెదక్‌అర్బన్, అక్టోబరు 2: ఏటీఎం సెంటర్లల్లో నగదు డిపాజిట్ చేయడానికి వస్తున్న వారిని మోసం చేస్తున్న ఓ వ్యక్తిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ నాగరాజు తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. జిల్లా కేంద్రంలోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామానికి చెందిన అరవింద్ ప్లాన్ ప్రకారం మాటువేస్తాడు. ఎవరైనా ఖాతాదారులు డబ్బులను డిపాజిట్ చేసేందుకు రావడాన్ని గమనించి వారితో అతడు మాటకలుపుతాడు. నగదు అవసరం ఉందని, మీకు ఫోన్ పే చేస్తానని డబ్బులు ఇవ్వాలని నమ్మబలుకుతాడు. అనంతరం డబ్బులు పంపినట్లు ఒక ఫేక్ మేసేజ్ చూపిస్తూ నగదుతో అక్కడి నుంచి పరారవుతున్నాడు. దీంతో మోసపోయిన పలువరు ఖాతాదారులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

అహింసే మార్గం

అహింసే శాంతి స్థాపనకు మార్గమని అధికారులు, నాయకులు పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. గాంధీ చూపిన శాంతి మార్గం అనుసరణీయమన్నారు.
- ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్


గజ్వేల్: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి


సిద్దిపేట టౌన్: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు



సిద్దిపేట కల్చరల్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు


బెజ్జంకి: మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


చిన్నకోడూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చేర్యాల పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో..


నంగునూరు: పాలమాకులలో..


హుస్నాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఎంగిలి పూల బతుకమ్మ.. ఊరువాడా ఆడెనమ్మా

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగ ఆరంభమైంది. గ్రామాల్లో, పట్టణాల్లో మహిళలు, యువతులు, చిన్నారులు తీరొక్క పూలతోని బతుకమ్మను పేర్చి ఆడిపాడారు.
- న్యూస్ నెట్‌వర్క్


సిద్దిపేట కల్చరల్: పార్వతిమాత గుడి వద్ద..


గజ్వేల్ రూరల్: ధాతర్‌పల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

జగదేవ్‌పూర్, అక్టోబరు 2: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో కేవీపీఎస్ 26వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేవీపీఎస్ అధ్యక్షుడు పోసాన్‌పల్లి మురళీ కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. కుల వివక్షత, అంటరానితనాన్ని విడనాడాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు గుండ్రు శ్రీకాంత్, నాయకులు రాజు, నవీన్, వెంకట్, కరుణాకర్, స్వామి, సాయి, ప్రభు, విష్ణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ఉపాధ్యాయురాలు

కొండపాక, అక్టోబర్ 2: హైదరాబాద్ కళాభారతిలో సాహితీ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య క్విజ్ లో కొండపాక మండలం మర్పడగ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉమారాణి అనే ఉపాధ్యాయురాలు ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి అందుకుంది. కార్యక్రమంలో సాహితి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విద్యాధరరావు, కృష్ణ, రాధా కుసుమ పాల్గొన్నారు.

వీధిదీపాల అందజేత

తొగుట, అక్టోబరు 2: మండలంలోని జప్తిలింగారెడ్డిపల్లిలో మాజీ ఎంపీపీ గాందారి లతా నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో రూ.2 లక్షల విలువ చేసే సుమారు 80 స్ట్రీట్ లైట్లను బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకుకుని బుధవారం గ్రామ పంచాయితీ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి వేలాద్రి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ సిలివేరి రాంరెడ్డి, నాయకులు భూపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, కొండల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం..

మద్దూరు, అక్టోబరు 2: మండలంలోని మర్మాముల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త జగ్గని యోహాను మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు సుందరగిరి సత్యనారాయణ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థి సహాయాన్ని అందించారు. ఆయనవెంట నాయకులు ఇండ్ల చంద్రమౌళి, లింగం తదితరులున్నారు.

ఊరూరా గ్రామ సభల నిర్వహణ


జగదేవ్‌పూర్: తిగుల్‌లో పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న ఎంపీడీవో యాదగిరి

జగదేవ్‌పూర్, అక్టోబరు 2: గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మండలంలో అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారుల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు. గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ద్వారా పారిశుధ్య నిర్మూలన చర్యలు చేపట్టినట్లు వివరించారు. దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించాలని కోరారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, తహసీల్దార్ కృష్ణమోహన్, ఏవో వసంతరావు, శ్రీనివాస్, కార్యదర్శులు ప్రవీణ్, నాగరాజు, భాను, తిరుపతి, మమత, మల్లేశం, రాజగోపాల్, సతీష్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

● మర్కుక్: గ్రామ ప్రజల ఆకాంక్షే గ్రామసభ అని తహసీల్దార్ ఆరిఫా అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని చేబర్తి గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాలు సుభిక్షంగా ఉన్నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఉపసర్పంచ్ స్వామి, వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాందాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, మహనీయుల జయంతోత్సవాల కమిటీ అధ్యక్షుడు జాలని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పట్టణాన్ని పచ్చదనంతో నింపుదాం

● మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి

చేర్యాల, అక్టోబరు 2: సంపూర్ణ పరిశుభ్రతతో పట్టణాన్ని పచ్చదనంతో నింపుదామని చేర్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక అంగడిబజారు చౌరస్తా వద్ద మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్త, చెదారం తొలగించారు. కార్యక్రమంలో కమిషనర్ నాగేందర్, కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, చెవిటి లింగం, మంగోలు చంటి, సతీశ్, మేనేజర్ ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ దివాస్‌లో సిద్దిపేట మున్సిపల్ కమిషనర్

సిద్దిపేట టౌన్, అక్టోబరు2: స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో ప్రధాని మోదీ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు నాంపల్లితో కలిసి సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ హాజరయ్యారు. రాష్ట్రంలోని మొత్తం 143 మున్సిపాలిటీలుండగా స్వచ్ఛత హీ సేవాలో భాగంగా ప్రతీరోజు ప్రజలను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించినందుకుగాను గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థకు, సిద్దిపేట మున్సిపల్‌తో పాటు మరో 3 మున్సిపాలిటీలకు ఆహ్వానం అందింది.

బహుజన బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలి

● జేఏసీ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

అక్కన్నపేట, అక్టోబరు 2: ఈ నెల 7న హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే బహుజన బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ వేడుకల వాల్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న బతుకమ్మ సంప్రదాయం తెలంగాణలో పుట్టడం మనందరికీ ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాంనాయక్, జేఏసీ నాయకులు ముక్కెర సంపత్‌కుమార్, తొందూరి ఎల్లయ్య, పొడిశెట్టి కుమారస్వామి, వేముల జగదీశ్, గంపల శ్రీనివాస్, జక్కుల రమేష్, జనగోని శ్రీనివాస్, ఏపీవో ప్రభాకర్‌గౌడ్, ఏపీఎం శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి లక్ష్మీకాంతారావు, సీసీలు గొర్ల తిరుపతి, గిరిమల్ల రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, నాయకులు టేకుల కుమార్, పులికాశి రమేష్, మహిళా సమైక్య నాయకులు బొడిగం సూరవ్వ, స్పందన, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు


అక్కన్నపేట: వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

● హుస్నాబాద్ రూరల్: ఈ నెల 7న హుస్నాబాద్‌లో నిర్వహించే బహుజన బతుకమ్మ వేడుకలకు తరలి రావాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని మహ్మదాపూర్‌లో బహుజన బతుకమ్మ వేడుకల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బహుజన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, అరుణోదయ కళకారులు విమలక్క హాజరవుతారని తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● గజ్వేల్ సీఐ సైదా

గజ్వేల్, అక్టోబరు 2: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ బి.సైదా సూచించారు. గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఎన్‌సీసీ శిక్షణ క్యాంపులో బుధవారం ఆయన విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చెడు అలవాట్లకు బానిసలు కావొద్దని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలన్నారు. 33బెటాలియన్ సంగారెడ్డి అధికారి లెఫ్టినెంట్ కల్నల్ పీఎంఎస్‌రావు సీఐ సైదాకు జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో సుబేదార్ మేజర్ రాంహరి, ఏఎన్‌వో ఆర్.మహేందర్‌రెడ్డి, ఎన్‌సీసీ కెడెట్లు ఉన్నారు.

● మర్కుక్: గ్రామ ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ దామోదర్ సూచించారు. మండలంలోని దామరకుంటలో గ్రామపెద్దలతో, యువకులతో కొద్దిసేపు మాట్లాడారు. ఆయనవెంట మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు కృష్ణయాదవ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సత్తిబాబు, మాజీ సర్పంచ్ గాయత్రి, బాలనర్సయ్య, గ్రామస్థులు, యువకులు ఉన్నారు.



గజ్వేల్ మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ సైదా

అధికారం పోయినా బీఆర్ఎస్‌కు అహంకారం పోవట్లేదు

● కాంగ్రెస్ దుబ్బాక ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక, అక్టోబరు 2: అధికారం పోయినా బీఆర్ఎస్‌కు అహంకారం పోవడంలేదని, జిల్లా మంత్రిగా, ఆడబిడ్డగా దుబ్బాకకు వచ్చిన కొండాసురేఖపై అనుచిత వాఖ్యలు చేయడంలో కచ్చితంగా బీఆర్ఎస్ హస్తం ఉందని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. దుబ్బాకలోని తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దుబ్బాకకు వచ్చిన మంత్రిని నిధులు కోరాల్సిన ఎమ్మెల్యే, ప్రోటోకాల్ పేరుతో రాజకీయం చేయడం దారుణమన్నారు. దుబ్బాక నిధులను సిద్దిపేటకు అప్పటి మంత్రి తన్నీరు హరీశ్‌రావు తరలించుకుని వెళ్తే, అప్పుడు ప్రోటోకాల్ గుర్తుకురాలేదా అని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు కాల్వన రేష్, రాజిరెడ్డి, మచ్చశ్రీనివాస్, అనంతుల శ్రీనివాస్ ఉన్నారు.

● రాయపోల్: ఇటీవల దుబ్బాకలో నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖను చేనేత కార్మికుల సమస్యలను తెలిపే విధంగా నేతన్నలు నేసిన నూలు పోగుల దండ వేయొచ్చా అక్కా అని అడిగి ఎంపీ రఘునందన్‌రావు దండ వేస్తే బీఆర్ఎస్ వారు ఆ ఫోటోను అసభ్యకరమైన రీతిలో సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని, బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని మెదక్ పార్లమెంట్ బీజేపీ ఎస్సీ విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి స్వామి డిమాండ్ చేశారు. మండలంలోని బేగంపేటలో బుధవారం ఆయన మాట్లాడారు. ఆయన వెంట బీజేపీ నాయకులు పాల్గొన్నారు.


దుబ్బాక: మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి







ముంపు గ్రామాల ప్రజలతో రాజకీయాలు సరికాదు

● ఎమ్మెల్సీ వంటేరి యాదవరెడ్డి


గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబరు 2: ముంపు గ్రామాల ప్రజలతో రాజకీయాలు సరికాదని ఎమ్మెల్సీ వంటేరి యాదవరెడ్డి అన్నారు. గజ్వేల్ పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మాణం కోసం భూములను త్యాగం చేసిన వారికి కేసీఆర్, హరీశ్‌రావు అన్ని విధాల అండగా నిలిచారని, కేవలం 10శాతం మందికి మాత్రమే పెండింగ్‌లో ఉందని, వారందరికి ప్యాకేజీలు, పరిహారం ఇచ్చే లోపే పార్టీ అధికారం కోల్పోయిందన్నారు. కేటీఆర్, హరీశ్‌రావుపై మైనంపల్లి హనుమంతరావు వాడిన భాష సరికాదన్నారు. 24ఏళ్లుగా తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంట నిలబడ్డారని, అధికారాన్ని అప్పగించారన్నారు.

మైనంపల్లి హనుమంతరావుకు దమ్మంటే.. గజ్వేల్, సిద్దిపేటల మాదిరిగా మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించాలని గజ్వేల్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి సవాల్ విసిరారు. గజ్వేల్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మైనంపల్లికి కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ అంటేనే వెన్నులో వణుకు పుడుతుందని, ప్రజాక్షేత్రంలో మాట్లాడుతున్నప్పుడు మతిభ్రమించి కాకుండా ఆలోచించి మాట్లాడాలని హితవుపలికారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లలో కేవలం రెండు శాతం మందికి మాత్రమే ఆయా పరిహారాలు పెండింగ్‌లో ఉన్నాయని, వారికి వెంటనే పరిహారం, ప్యాకేజీలు అందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మెదక్ నియోజకవర్గానికి రింగ్ రోడ్డును మంజూరు చేసిందని, ఏడుపాయల అభివృద్ధికి రూ.100కోట్లను మంజూరు చేశారని, వాటిని ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. దమ్మంటే సదరు పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, దుర్గాప్రసాద్, అత్తెల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

మైనంపల్లిపై ఫిర్యాదు

సిద్దిపేట టౌన్, అక్టోబరు 2: ప్రశాంతంగా ఉన్న సిద్దిపేటకు కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హనుమంతరావు వచ్చి చిల్లర వాఖ్యలు చేస్తే సహించేదిలేదని మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం, బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మూసీనది పరివాహక ప్రాంతాన్ని సుందరీకరణ పేరుతో ప్రభుత్వం హైడ్రామాలు చేస్తున్నదని తెలిపారు. సిద్దిపేటకు వచ్చిన మైనంపల్లి హనుమంతరావు హుందాగా వ్యవహరించాల్సింది పోయి చిల్లర, వీధి రౌడీలాగా ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు అరవింద్‌రెడ్డి, భూపేష్, సాయన్నగారి సుందర్, నందిని శ్రీనివాస్, సయ్యద్, నవీన్, పయ్యావుల శ్యామ్‌యాదవ్, నాగరాజు, రమేష్, కొర్తివాడ లక్ష్మణ్, గుజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు.

● తొగుట: మల్లన్నసాగర్ నిర్వాసిత గ్రామాల ప్రజల గురించి మైనంపల్లి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి ఎద్దేవా చేశారు. మండలంలోని తుక్కాపూర్‌లో మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ మైనంపల్లి హన్మంతరావుపై తొగుట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొమురయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీలు సుతారి రమేశ్, వేల్పుల స్వామి, నాయకులు అనిల్‌కుమార్, మాదాస్ అరుణ్‌కుమార్, భైరాగౌడ్, ఎల్లం, గణేష్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

● చిన్నకోడూరు: కాంగ్రెస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు బీఆర్ఎస్ నాయకులపై చౌకబారు విమర్శలు మానుకోవాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు కాముని శ్రీనివాస్ హెచ్చరించారు. చిన్నకోడూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, రమేష్, కనకయ్య రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సిద్దిపేట టౌన్: సిద్దిపేటలోని సీపీ కార్యాలయంలో మైనంపల్లి హనుమంతరావుపై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీకి కేసీఆర్ సమయం ఇవ్వట్లేదు

● పేద ప్రజల సంక్షేమంపై ఆయనకు చిత్తశుద్ధి లేదు
● డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్, అక్టోబరు 2: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీకి కేసీఆర్ సమయం ఇవ్వట్లేదని డీసీసీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆరోపించారు. గజ్వేల్ పట్టణంలోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దాదాపుగా 800 చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక నాయకుడు ప్రతాప్‌రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును విమర్శించే అర్హత వంటేరు ప్రతాప్‌రెడ్డికి లేదన్నారు. రూ.150కోట్ల ప్రొసీడింగ్స్ క్యాన్సిల్ అయ్యాయని చెబుతున్న ప్రతాప్‌రెడ్డి ఆ ప్రొసీడింగ్‌లకు అతీగతీ ఉందా అని ప్రశ్నించారు. ఎలాంటి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేకుండా ఉత్తి కాగితాలను ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ప్రొసీడింగ్‌లపై దమ్ముంటే కోర్టుకు వెళ్లి పోరాడాలని సూచించారు.

నేడు మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నేడు ప్రమాణస్వీకారం చేయనుందని డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు హాజరవుతారని తెలిపారు. ఆయనవెంట ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, నాయకులు రవీందర్‌రెడ్డి, మల్లేశం, కుంట్ల లక్ష్మారెడ్డి, యాదగిరి, సయ్యద్ మతీన్, జహీర్, సుభాష్ చంద్రబోస్, ఆకుల ప్రభాకర్, భిక్షపతి, హరినాథ్, సిద్దిపేట శ్రీనివాస్, మహంకాళీ శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, శేఖర్‌గౌడ్, శ్రీకాంత్, అజహర్, నక్క రాములు తదితరులున్నారు.

జీరో ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలి

● సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం

సిద్దిపేట టౌన్, అక్టోబరు2: ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం జీరో ఎల్ఆర్ఎస్‌ను అమలు చేయాలని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల సాయిరాం డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వంలో లేనప్పుడు ఎల్ఆర్ఎస్ దోచుకుని దాచుకోవడానికేనని నాడు వ్యాఖ్యలు చేసిన మీరు, నేడు అధికారంలోకి రాగానే అదే ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను తెరపైకి తీసుకువచ్చారని చెప్పారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఇంతవరకు అమలు చేయలేదని చెప్పారు. జీరో ఎల్ఆర్ఎస్ అమలు చేయకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు భూపేష్, నందిని శ్రీనివాస్, అతీక్ అహ్మద్, పయ్యావుల శ్యామ్‌యాదవ్, బండి శ్రీకాంత్, పెరిక నాగరాజు, సయ్యద్, గుజ్జ రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌లో ఉంటూ.. కాంగ్రెస్‌నే తిడతావా'


సమావేశంలో మాట్లాడుతున్న అత్తు ఇమామ్, కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట టౌన్, అక్టోబరు2: కాంగ్రెస్‌లో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సింది పోయి, పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలను తిట్టిన చక్రధర్‌గౌడ్‌ను వెంటనే పార్టీ నుంచి బహిష్కరించాలని ఆ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, నాయకులు బొమ్మల యాదగిరి, మార్క సతీష్, ముద్దం లక్ష్మి, కలీమొద్దీన్ డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకుడు అని చెప్పుకుంటున్న చక్రధర్‌గౌడ్‌కు అసలు సభ్యత్వం ఎవరిచ్చారన్నారు. బీఆర్ఎస్‌కు ఏజెంట్‌లాగా వ్యవహరిస్తున్న అసలైన, నిజమైన కోవర్టు చక్రధర్ అని ఆరోపించారు. ఇటీవలే పార్టీలో చేరిన నీకు, సుడా చైర్మన్ పదవి అడగడానికి అర్హత ఉందా? అని ప్రశ్నించారు. స్థాయికి తగ్గట్టు మాట్లాడాలని మరోసారి పార్టీకి నష్టం చేస్తే ఉరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకులు సాకి ఆనంద్, అలకుంట మహేందర్, రియాజుద్దీన్, కలిముద్దీన్, షాబుద్దీన్, గయాజుద్దీన్, సంతోష, వహబ్, జనార్దన్, రాజిరెడ్డి, కవిత, వనజ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిహ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మద్దూరు, అక్టోబరు 2: ఇటీవల నిర్వహించిన హ్యాండ్‌బాల్ పోటీల్లో ఎస్‌జీఎఫ్ అండర్ 17 సంవత్సరాల బాలబాలికలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని ఎంఈవో వరదరాజు తెలిపారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులు బి. ఐశ్వర్య, పి. మాన్యత, సీహెచ్ విశ్వతేజ, లద్నూరులోని ఉన్నత పాఠశాలలోని కె. రజనీకాంత్ హుస్నాబాద్‌లో నిర్వహించిన సెలక్షన్స్‌లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. నారాయణపేట్ జిల్లా కోస్గిలో నేటి నుంచి 5వరకు నిర్వహించే హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి ఎంపికవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతల, లద్నూరు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఇంతియాజ్‌హుస్సేన్, వ్యాయామ ఉపాధ్యాయులు రఫత్, దామెర ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి యోగా పోటీలకు..


విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు అయిలయ్య

చేర్యాల, అక్టోబరు 2: చేర్యాల మండలం ఆకునూరు జడ్పీఎస్ఎస్‌కు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికయ్యారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల సిద్దిపేటలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ఎం. సాత్విక, అవంతిక రిథమిక్ యోగాపేర్ సబ్‌జూనియర్స్ విభాగంలో ఎంపికయ్యారు. ట్రెడిషనల్ యోగా సబ్ జూనియర్స్ విభాగంలో సీహెచ్ భార్గవి, బి.సంజన, ఆర్టిస్టిక్ యోగ జూనియర్స్ విభాగంలో వి.శిరీష, సబ్ జూనియర్ సింగిల్స్ విభాగంలో టి. దివ్యశ్రీ అత్యుత్త ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సంగారెడ్డి జిల్లాకేంద్రంలోని ముదిరాజ్‌భవన్‌లో నేటి నుంచి నిర్వహించే పోటీల్లో వారు పాల్గొననున్నారు.

గంజాయి నిందితుల అరెస్టు

సిద్దిపేట క్రైం, అక్టోబరు 2: విశాఖపట్టణం, హైదరాబాద్‌లోని ధూల్‌పేట నుంచి గంజాయి కొనుగోలు చేసి సేవిస్తూ, ఇతరులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్న నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన సిద్దిపేట పట్టణంలో బుధవారం చోటుచేసుకున్నది. సిద్దిపేట టూటౌన్ సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన బందుగుల శశివర్దన్, కోడూరి సురేష్, గడ్డం రఘువంశీ, దుబ్బాక దయాకర్, బాలిశెట్టి లక్ష్మణ్, ఎండీ. చాంద్ పాషా, ఒగ్గు రోహిత్, ఎండీ. షాదుల్, కాసనగొట్టు నివాస్‌లు వివిధ ప్రాంతాల నుంచి గంజాయి కొనుగోలు చేసి వారు సేవించడం, ఇతరులకు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. నిందితులు పట్టణంలోని డబుల్ బెడ్‌రూం కాలనీలో గంజాయి సేవిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సీఐ ఉపేందర్, ఎస్ఐ రాజేశం, పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లారు. నిందితులు గోడ దూకి పారిపోయే ప్రయత్నం చేయగా శశివర్దన్ కాలుకు గాయమైంది. షాదుల్లా, నివాస్ పారిపోగా మిగతా ఏడుగురిని అరెస్ట్ చేశారు.